# పన్నులు, పన్నేతరముల

# విధి విధానాలు

వి. సంజీవరావు, ఫాకల్టీ మెంబర్,
విస్తరణ శిక్షణా కేంద్రం,
బాపట్ల

# రెవెన్యూ రాబడులు -సొంత ఆదాయములు  రెండు రకములు

## సొంత ఆదాయములు

### పన్నులు

1. ఇంటి పన్ను
2. లైబ్రరీ సెస్సు
3. ఫైర్ టాక్స్
4. స్పోర్ట్స్ సెస్
5. వినియోగ చార్జీలు

### పన్నేతరములు

#### ఫీజులు, రుసుములు

1.లైసెన్స్ ఫీజులు
2.ఆక్రమణల రుసుములు
3.లేఅవుట్ ఫీజులు
4.బిల్డింగ్ పర్మిషన్ ఫీజు
5.బందెల దొడ్డి ఫీజు
6.లైసెన్స్ లేని పందులు కుక్కల పై రుసుము
7. నిటిపంపులపై ఫీజు
9. వారంటు/జప్తు
10.అపరాధ రుసుము
11.రహదారి రసుము
12.దృవపత్రముల జారీ పీజు
13.ఇతరములు

#### ఆదాయాన్ని ఇచ్చే ఆస్తులు

వేలములు మరియు అద్దెలు
1.సంతలు
2.కబేళాలు
3.చేపల చేపల చెరువులు
4.షాపింగ్ కాంప్లెక్స్ లు అద్దెలు
5.ఫెర్రీలు
6.పండుగలు ,ఉత్సవాలు నుండి ఆదాయము
7.ఇతరములు

## గ్రామ పంచాయతీ విధించే పన్ను లు: -

1) ఇంటి పన్ను, లైబ్రరీ పన్ను, ఫైర్ టాక్స్, స్పోర్ట్స్ టాక్స్, వినియోగ ఛార్జీలు.

1. **ఇంటి పన్ను:** - ఇంటి పన్ను విధించి వసూలు చేయు విధానము పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 61, 62 మరియు జీవో 2822 date 12.3.1965 మరియు GO No. 30 date 20.01.1995 లో వివరించబడినది.

2. **లైబ్రరీ సెస్సు:** - ప్రతి గ్రామ పంచాయతీ ఇంటి పన్ను లో 8% చొప్పున అదనంగా ప్రజల నుంచి వసూలు చేసి గ్రంథాలయ సంస్థ చెల్లించాలి. ( Go MS no 391 విద్యాశాఖ తేదీ 28.10.1994 సెక్షన్ 1 ( ఎ ) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల చట్టం 1960) వసూలు కాబడిన తేదీ నుంచి 30 రోజుల లోపు సంబంధిత హెడ్ నందు జమ చేయాలి.

3. **ఫైర్ టాక్స్:** ప్రతి గ్రామ పంచాయతీ ఇంటి పన్ను లో 1% చొప్పున అదనంగా ప్రజల నుంచి వసూలు చేసి అగ్నిమాపక సంస్థకు చెల్లించాలి.

4. **స్పోర్ట్స్ సెస్సు** : ప్రతి గ్రామ పంచాయతీ ఇంటి పన్ను లో 3% చొప్పున అదనంగా ప్రజల నుంచి వసూలు చేసి జిల్లా క్రీడ ప్రాధికర సంస్థకు చెల్లించాలి.

## 5. **వినియోగ ( యూజర్ చార్జీలు): -**

పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 71 ప్రకారం గ్రామ పంచాయతీ ఇండ్లపై కొన్ని ప్రత్యేక పన్నులు విధించవచ్చు.
- జీవో నెంబర్ 252 తేదీ 2.7.1997 ప్రకారం ఈ ప్రత్యేక పన్నులను ఇంటి పన్ను పైన సర్ చార్జ్ గా విధించవచ్చు.
ఈ పద్ధతి స్థానంలో కొత్తగా వినియోగదారుల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టింది.
ఇందులకు జీవో 97 తేదీ 14. 3. 2002 నందు వివరించబడినది.

- వీధి దీపాలు , డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా నిర్వహణ నిమిత్తం యూజర్ ఛార్జీలు వసూలు చేయ వచ్చును.
వీటి నిర్వహణకు అయ్యే ఖర్చును ఈ సేవలను వినియోగించుకునే ఇండ్ల నుంచి వసూలు చేయాలి.
- యూజర్ చార్జీలు విధింపు ను ప్రత్యేక గ్రామ సభ తీర్మానం ద్వారా ఆమోదించాలి. తర్వాత గ్రామపంచాయతీ సగానికి తక్కువ కాకుండా మెజారిటీతో ఆమోదించారు. యూజర్ చార్జీలు ఎంత నిమిత్తం ఎంత రేట్ లో ఎంత కాలానికి ఇస్తున్నారో తీర్మానంలో తెలియజేయాలి .

## ఫీజులు – రుసుములు




1. <u>**లైసెన్స్ ఫీజు లు :-**</u>

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 119 ప్రకారం గ్రామ హద్దులులో గల ఏ ప్రదేశం లో నైనా Go Ms.No 6 PR శాఖ date:10.01.1996 పేర్కొనబడిన వృత్తులకు, వ్యాపారాలు సంబంధించి గ్రామ పంచాయతీ నుంచి లైసెన్స్ పొందాలని నోటిఫికేషన్ ద్వారా ప్రకటించాలి. నోటీస్ బోర్డ్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మరియు గ్రామం లోని ముఖ్యమైన 3 ప్రదేశాలలో ప్రకటించాలి. సెక్షన్ 120 ప్రకారం అవిరిశక్తి లేక ఇతర శక్తిని వినియోగించటకు ఉద్దేశించిన కర్మాగారములు లేక పని స్థలములు నిర్మించుట, స్థాపించుట లేక ఏర్పాటు చేయుటకు లైసెన్స్ ఫీజు మూడు సంవత్సరాలకు ఒకసారి చెల్లించాలి. (Go.Ms.No.16 పంచాయత్ రాజ్ శాఖ 10.01.1996 )

2. **ఆక్రమణలపై రుసుము**: సెక్షన్ – 99 – అనభ్యంతరకరమైన ఆక్రమణలు చేసినందుకు, పంచాయతీ స్థలాన్ని ఆక్రమించినందుకు గ్రామ పంచాయతీ నిర్ణీత రుసుము చెల్లించాలి.

3. **బందెల దొడ్డి ఫీజు**: సెక్షన్ – 46(13) – ట్రెస్ పాస్ – నిర్బందించిన పశువులు – యజమానులు – గ్రామ పంచాయతీ నిర్ణీత రుసుము చెల్లించాలి.

**4. లేఅవుట్లు మరియు గృహ నిర్మాణాలకు అనుమతి మంజూరు: -** జనాభా పెరుగుదల వల్ల గ్రామాల జనాభా, అవసరాలు పెరుగుతున్నాయి. జనావాసలు క్రమబద్ధంగా పెరగనట్లయితే, గృహ నిర్మాణాలు నియమబద్ధంగా జరగనట్లు అయితే ప్రాథమిక సౌకర్యాలు అయిన రక్షిత నీటి సరఫరా పైపులైన్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు నిర్మాణం సక్రమంగా చేపట్టలేము. అందుకే పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 121 లేఅవుట్లు గృహ నిర్మాణాలకు గ్రామ పంచాయతీ అనుమతి తప్పనసరి చేస్తు ఆదేశించింది. (లేఅవుట్లు గృహ నిర్మాణాలకు సంబదించిన నియమాలు. Go.No67 date 26.2.2002 మరియు Go.Ms.No 12 date 8.2.2016 అమలలో కలవు.

5.**కుక్కలు/పందులకు లైసెన్సులు**: సెక్షన్ 92 – పెంపకందార్లు లైసెన్సు పొందుట – పొందనిచో కుక్క లేదా పంది నిర్బంధం – జరిమానా వసూలు – కుక్క ఒక్కొంటికి రూ. 1/- మరియు పంది ఒక్కొంటికి రూ. 5/- - జరిమానా చెల్లించి యజమానులు వాటిని తీసుకు వెల్లనట్లైతే, వాటిని నిబంధనలకు లోబడి సంహరించుట.

6. **ప్రైవేటు కుళాయి ఫీజు**: గ్రామపంచాయతీ నిర్వహించే రక్షిత నీటి సరఫరా పథకం ద్వారా గృహాలకు కుళాయి కనెక్షన్ తీసుకున్న యజమానుల నుంచి నిబంధనల మేరకు నెలనెలా ఫీజు వసూలు చేస్తారు, గ్రామ పంచాయతీ కి ఇంటి పన్ను తర్వాత ప్రధాన ఆదాయ వనరుగా ఈ ఫీజును చెప్పవచ్చును.




7.**వారంటు/ జప్తు ఫీజు**: బాకీ పడిన వ్యక్తులు – పంచాయతీ కార్యదర్శి నోటీసు జారీ – బకాయిలు 15 రోజులలోగా చెల్లింపు – లేనిచో వ్రాత పూర్వక వివరణ – సమంజసంగా లేని జావాబు – వారంటూ జారీ – చరాస్తి జప్తు – బకాయి మొత్తాన్ని జప్తు నిర్వహణ చార్జీలతో సహా రాబట్టుట.

8.**అపరాధ రుసుములు**: సెక్షన్ 82 నుండి 144 వరకు వివరించబడిన గ్రామ పంచాయతీచర్యలు, అధికారాలు – ఆటంకాలు – అపరాధ రుసుముల విధించి వసూలు చేయుట.

9.(a) **రహదారి రుసుము: -** గ్రామంలో వ్యవసాయము ప్రధాన వృత్తి వ్యవసాయం పనుల నిమిత్తం మరియు పాడి పాల నిమిత్తం గ్రామస్తులు ఎద్దులు, దున్నపోతులు, గేదెలు, మేకలు, గొర్రెలు మొదలైన పశువులను అమ్మటం, కొనడం కానీ చేస్తుంటారు. ఇటువంటి సందర్భాలలో ఇతర గ్రామాలకు రవాణా చేస్తున్న పశువులకు నిబంధనల ప్రకారం రహదారి రుసుము చెల్లించి, పశువులను గ్రామ పంచాయతీ నుంచి రశీదు పొందాలి, రహదారి అనుమతి పత్రం లేని పశువులను ఇతర గ్రామాలకు రవాణా చేయరాదు.

(b) **పబ్లిక్ మార్కెట్లలో అమ్మకానికి తెచ్చిన జంతువులపై ఫీజు: -** సెక్షన్ 104 (2) ప్రకారం మరియు జీవో 68 తేదీ 16 10 1995లో వివరించినట్లు పబ్లిక్ మార్కెట్లో అమ్మకానికి తెచ్చిన జంతువులపై ఫీజులు వసూలు చేయవచ్చును. ఈ జంతువులకు నీడ నీరు, లాంటి సౌకర్యాలు గ్రామపంచాయతీ తన ఖర్చులతో ఏర్పాటు చేయాలి, డబ్బు చెల్లింపుపై జంతువులకు మేత కూడా ఏర్పాటు చేయాలి.

10. **ధ్రువపత్రాల జారి ఫీజు** : - గ్రామ పంచాయతీ నుంచి గ్రామస్తులు వివిధ రకాలైన సేవలను పొందుతారు. ప్రస్తుతం సుమారు ఐదు వందల ఇరపై ఐదు సేవలు కల్పించబడుచున్నాయి. ఈ ధ్రువపత్రాల జారీ నిమిత్తం గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా నిర్ణయించిన ఫీజులు వసూలు చేయ వచ్చును.

11. **ఇతరములు: -** గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరు యజమానులు క్లెయిమ్ చేయని ఆస్తులు గ్రామ పంచాయతీకి చెందుతాయి. (Sec 54 మరియు 55 మేరకు )

# ఆదాయాన్ని ఇచ్చే ఆస్థులు

**ప్రైవేట్ మార్కెట్లు/ బండ్ల స్టాండ్లు/ పశువధ - లైసెన్సులు**

1. **ప్రైవేట్ మార్కెట్లు**: **సెక్షన్** – 105, **జి.ఓ.ఎం.ఎస్.నెం.** 58 **తేదీ**: 18.02.2000

- ప్రైవేటు మార్కెట్ కొరకు లైసెన్సు కోరు వ్యక్తి ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి 30 నుంచి 90 రోజుల మధ్య లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకోవాలి. పంచాయతీ నుండి లైసెన్సు పొందకుండా మార్కెట్ ప్రారంభించరాదు
- క్రిందటి సంవత్సరం మార్కెట్ స్వంతదారునకు వచ్చిన ఆదాయం మొత్తంలో 15% లైసెన్సు ఫీజుగా చెల్లించాలి.
- ప్రైవేటు మార్కెట్ల యజమానులు, మార్కెట్లో రోజువారీ వసూళ్ల కొరకు రశీదులను పై ఉత్తర్వులలో తెల్పిన విధంగా ముద్రింప చేయాలి. వసూలు చేయు రేట్ల పట్టికను మార్కెట్ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ప్రదర్శించాలి.
- వసూళ్ళు మరియు చెల్లింపుల రిజిష్టరును సక్రమంగా నిర్వహిస్తూ ప్రతి నెలా పంచాయతీ కార్యదర్శి వారికి చూపవలెను.

2. **ప్రైవేట్ బండ్ల స్టాండు: సెక్షన్** – 116

- పంచాయతీ నుండి లైసెన్సు పొందకుండా ప్రైవేటు బండ్ల స్టాండు ప్రారంభించరాదు. పొందిన లైసెన్సును ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేయించుకోవాలి.
- గ్రామ పంచాయతీ అనుమతించిన తేదీ నుండి లైసెన్సు షరతులు అమలులోకి వస్తాయి.
- లైసెన్సు ఇచ్చుటకు లేదా రెన్యూవల్ చేయుటకు రూ. 200/-లు మించని ఫీజును చెల్లించాలి.

5. 3. **పశువధకై కసాయి వారికి లైసెన్సులిచ్చుట: సెక్షన్ – 118 (జి.ఓ.ఎం.ఎస్.నెం. 77 తేదీ: 13.03.2001)**

- కార్యనిర్వాహక అథారిటీ నుండి వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండా ఏ జంతువు/ పక్షిని వధించరాదు.
- కార్యనిర్వాహక అథారిటీ నుండి లైసెన్సు పొందకుండా ప్రజలకు అమ్మటం కోసం ఏ జంతువునూ వధించరాదు.

4. **పండుగలు మరియు ఉత్సవాలు** (**సెక్షన్** – 114, **జి.ఓ.ఎం.ఎస్.నెం.** 127, **తేదీ**: 14.03.1996):

పండుగలు మరియు ఉత్సవాలను గ్రామ పంచాయతీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్తులు నిర్వహిస్తాయి.

**ఆదాయ పంపిణీ**: గ్రామ పంచాయతీ మార్కెట్లు – 100%,

మండల పరిషత్ మార్కెట్లు - 50:50

జిల్లా పరిషత్ మార్కెట్లు - 25:37.5:37.5

## 5. మార్కెట్లు

- **మార్కెట్ల వర్గీకరణ** (**సెక్షన్** – 112, **జి.ఓ.ఎం.ఎస్. నెం.** 628 **తేదీ**: 23.09.1995):

ప్రభుత్వ మరియు ప్రైవేటు మార్కెట్లను గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ మార్కెట్లుగా వర్గీకరించటం జరిగింది.

- **ఆదాయ పంపిణీ**: గ్రామ పంచాయతీ మార్కెట్లు – 100%,

  మండల పరిషత్ మార్కెట్లు - 35:65

  జిల్లా పరిషత్ మార్కెట్లు - 25:37.5:37.5

6. **దహన ఖనన వాటికల రుసుము:** సెక్షన్ 87 ప్రకారం పంచాయతీ దహన, ఖనన వాటికలను ఏర్పాటు చేసి వాటిని ఉపయోగించుకున్నందుకు రుసుములను వసూలు చేయాలి. సదరు రేట్లను పంచాయతీ నిర్ణయించాలి.

7. **ప్రైవేటు మరుగుదొడ్లపై రుసుము:** సెక్షన్ 84 ప్రకారం గ్రామ పంచాయతీ, ఇండ్ల ఆవరణలోని చెత్తా, చెదారాములను మరియు మురికిని తొలగించుటకు, సదరు ఇండ్ల యజమానులతో ఒప్పందం చేసుకోవచ్చును. ఇందుకు వసూలు చేయవలసిన రుసుమును పంచాయతీయే నిర్ణయించాలి.

8. **సంతలు** : వారపు సంతలు నిర్వహణకు పంచాయతి తీర్మానం మేరకు రుసుము చెల్లించాలి.

9. **చేపల చేరువులు వేలము** : చిన్న తరహా నీటి పారుదల సౌకర్యాన్ని అందించే చెరువులు, పెద్ద సరస్సులు, తటాకాలు, ఇతర నీటి వనరులను గ్రామ పంచాయితీ ఆధీనంలోనే నిర్వహింపబడతాయి.

1. చేపల పాటకు సంబంధించినంత వరకు ప్రభుత్వం ప్రత్యేక నియమావళిని జారీ చేసింది. సదరు నియమాలు GO Ms no 343 PR date 10-04-78 లో జారీ అయినవి .

2. ఈ నియమావళి ప్రకారం ప్రజలకు వారి వృత్తి నిర్వహణకు ప్రత్యేకించిన చెరువులలో చేపలు పట్టుకొను హక్కు డివిజనల్ పంచాయతీ అధికారి నిర్ణయించిన కనీస ధరకు స్థానిక రజక సంఘానికి కౌలుకు ఇవ్వాలి. ఆ సంఘం అంగీకరించకపోతే వేలం వేయవచ్చు.

3. అదే విధంగా మిగిలిన చెరువులలో చేపలు పట్టుకొను హక్కు ఆ పంచాయతీ పరిధిలోని మత్స్యకారుల సహకార సంఘాలకు డివిజనల్ పంచాయతీ అధికారి నిర్ణయించిన కనీస ధర కౌలుకు ఇవ్వాలి. ఆ సంఘం అంగీకరించకపోయినా లేక అటువంటి సంఘం లేకపోయినా వేలం వేయవచ్చు.

4 ఈ సంఘాలు లేని చోట కానీ, అవి డివిజనల్ పంచాయతీ అధికారి నిర్ణయించిన కనీస ధరకు కౌలుకు తీసుకొని తిరస్కరించినప్పుడు గానీ చేపలు పట్టుకొనుటకు బహిరంగ వేలం వేయాలి.

10. **ఫెర్రీలు** : గ్రామపంచాయతీ లలో మాత్రమే మనకు ఎక్కువగా ప్రభుత్వం నిర్వహించే ఫెర్రీలు కనబడతాయి. ప్రజలు కాలువలను ఒక ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు చేర్చేందుకు ఫెర్రీలు ఉపయోగిస్తారు . ఈ ఫెర్రీలను స్థానిక సంస్థలు నిర్వహిస్తాయి. ఫెర్రీలలో ప్రయాణించే వారి నుంచి కొద్దిపాటి ఫీజు వసూలు చేస్తారు.

1. గ్రామపంచాయతీ / మండల పరిషత్ మేనేజ్మెంట్ కింద, ఒకటి కంటే ఎక్కువ గ్రామపంచాయతీ/ మండల పరిషత్తుల అధికార పరిధిలో గల పబ్లిక్ రోడ్ లను కలుపుతూ ఫెర్రీ ఉన్నప్పుడు మేనేజ్మెంట్ కొరకు జాయింట్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

11. **షాపింగ్ కాంప్లెక్స్ రెంట్స్** : గ్రామ పంచాయతి నిర్మాణము చేసిన షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులకు కౌలుకివ్వడం ద్వారా కూడా ఆదాయాన్ని పొందవచ్చు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR)








# ధన్యవాదములు


వి. సంజీవరావు, ఫాకల్టీ మెంబర్, విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల – 9440023804

డి. ఆర్.మంజుల, ఫాకల్టీ మెంబర్, విస్తరణ శిక్షణా కేంద్రం, శ్రీకాళహస్తి – 9490145601

జి. సత్యవాణి, ఫాకల్టీ మెంబర్, విస్తరణ శిక్షణా కేంద్రం, సామర్లకోట – 9505504256